# ఇన్ష్యూరెన్స్ యేజంటు

(8-వ పేజీ తరువాయి)

యజ: (యేదో విపత్తు సంభవించినట్టు) యేమని రాసుకున్నారు ? బడిపంతు లనా ?

యేజం : (అర్థంగాక) అవును. యేం ?

యజ : బడిపంతులు అనే హోదాకు విలువ, గౌరవం లేవు. బతకలేక బడిపంతులు అని అందరికీ చులకన! మేష్టరు అంటే కాస్తో కూస్తో గౌరవం వుంటుంది! నీ అభిప్రాయం యేమిటి శాంతా ?

శాంత: నిజమే! మేష్టరు అంటేనే బావుంటుంది.

యేజం : (ఖంగారుగా) రెంటికీ అట్టే భేదం లేదుగనక యేదిరాసుకున్నా యిబ్బందిలేదులెండి!

యజ : (విసుగ్గా) మీ కిబ్బంది లేకపోతే పోవచ్చు. నాకుమాత్రం యిబ్బందే! మేష్టరు అని రాసుకోండని నా కోరిక :

యేజం : (నిట్టూర్చి) ఇక మీరు అదే కావాలని కోరితే కాదనగలనా! (మారుస్తాడు) యేవిధంగా ప్రీమియమ్ను కట్టడానికి మీకు వీలుగా వుంటుంది ?

యజ: నెలవారీగా ఐతేనుళువుగావుంటుందేమో!

యేజం : సరే! (కలంతో ఫారంమీద వ్రాసినట్టు నటిస్తాడు. రామారావది గమనించడు.)

యజ : రాసేశారా ?...చూడండి. సంవత్సరాని కొకమారు ప్రీమియం కట్టడం చవుకకదూ? యేమంటారు ?

యేజం : కొంతవరకు అవు ననక తప్పదు.

యజ : మీ కేమీ అభ్యంతరం లేకపోతే, సంవత్సరాని కొకమారు ప్రీమియంకడ్తాను... మళ్లీ మీరు మార్పు చేయ్యాలిగామాలు...క్షమించండి...పోనీ ఆ మిగిలిపోయిన ఫారం వాడలేకపోయారూ ?

యేజం : ఆబాధ పడనవసరం లేదులెండి ! మీ,కేదన్నా అనుమానం కలగవచ్చునని యింకా ఆ విషయం రాసుకోలేదు.

యజ : (నిర్ఘాంతపడి) ఓహో ! అట్లాగా !

యేజం : (తాపీగా) మీ రింతకు పూర్వం యేదైన జబ్బునపడ్డారా ?

యజ: ఖచితంగా అవుననిగానీ, లేదనిగానీ చెప్పలేను. మొన్నరాత్రి అనుకుంటాను— అమాంతంగా శరీరంలో వొణుకు బయల్దేరింది. నా అవయవాలు నాపట్టు దప్పినట్టు ఫీలయాను.

యేజం : అరే పాపం !...తర్వాత ?

యజ : తర్వాత కదల్లేక మెలికలు తిరిగిపోతూ, పడకమీదే వుండిపోయాను...ఆ జబ్బేమిటో నాకు అంతుబట్టలేదు...మహా అవస్థపడిపోయాను. అంతేగదూ శాంతా ?

శాంత : భలే విచిత్రమైన వ్యాధిసుమండీ, నిజంగా ! (నిట్టూరు)

యజ : పాపం మాఆవిడకు ఆసమయాన యేమీ తోచిందిగాదు. దిగులుపడి కూర్చుంది.

యేజం : విచిత్రంగానే వుందండీ ! డాక్టరేమన్నాడు ? (ఆతురత కన్పరుస్తాడు)

యజ : డాక్టరా ? దేనికీ ? వొత్తిదొంగలు - జలగలు ! చాల తీవ్రంగా, వ్యాధివస్తే నే డాక్టర్లను నమ్ముతాను నేను...

యేజం : ఇంతకు ఆ జబ్బు యేమైవుంటుందీ అని నా సందేహం !

శాంత : నా సందేహంకూడా అదే నండీ !

యజ : ఆఁ ! యేముంటుంది ? అదోరకమైన పడిశమై వుండొచ్చు.

యేజం : జ్వరం గాదంటారా ?

యజ : జ్వరంగాకపోయినా జ్వరానికి సంబంధించిన పడిశమేమో! మీరే మనుకుంటున్నారు?

యేజం : నాకేం అర్థంగాలేదు అజబ్బేమిటో!

యజ : (చిరాకుతో) నేను సరిగా వివరించలేకపోతున్నాను. అందుకే మీకు అర్థంఐవుండకపోవచ్చు. చూసివుంటే మీకు బోధపడేది!

యేజం : ఆవిషయం వదిలేయండీ పోనీ ! మీ,రింతకు పూర్వం యే వ్యాధి వచ్చినప్పుడు డాక్టర్ని చూశారో జ్ఞాపకముందా ?

యజ : (అతిసహజంగా) ఆఁ!...నా గుండెలు ఆగిపోయినప్పుడు...!

యేజం : (తన గుండె లాగిపోయినంత ఆశ్చర్యంతో) యేమన్నారు ?...గుండెలు...ఆగిపోయినప్పుడా ?...యెలా మళ్లీ...బ్రదికా ?రు

యజ : (యేజంటు అవివేకి అన్న నిశ్చయంతో) గుండె లాగిపోవడం అంటే ఆగిపోవడం గాదు !...నా గుండె లప్పుడప్పుడు మర్మరధ్వనులు చేస్తుంటాయి !

యేజం : (దిగ్భ్రిమచెంది) అదేమిటి ?... మర్మరధ్వనా ?...అంటే ?

యజ : క్షణంసేపు నిశ్శబ్దంగావుంటే మీ కవినొచ్చు...(కొన్నిక్షణాలపాటు నిశ్శబ్దం - యేజంటు చెవియొగ్గి ఆలకిస్తాడు)

యేజం :(నిరాశతో) నా కేమీ వినబడ లేదండీ!

యజ : (ప్రతినిత్యం జరిగే సాధారణ విషయంగురించిలాగా) మాకు మల్లే వానికి మీరు అలవాటుపడాలి...నీకు వినబడదూ శాంతా ?

శాంత : (సహజంగా) వినబడకేం !... రోజూ మామూలేగా !

యేజం : (హతాశుడై) మీకు గుండె జబ్బుంటే యిన్ష్యూర్ చేయడానికి వీలుపడదు !


యజ : (అది విని హుషారుగా) అలా అనకండి ! ఇప్పుడిప్పుడు యీ పాలసీగురించి నాకు యింటరెస్టు కలుగుతోంది! నిరుత్సాహపరచకండి !

యేజం : అన్నట్టు యీ గుండెజబ్బువిషయంలో మిమ్మల్ని చూచిన డాక్టరు పేరుచెబుతారా

యజ : (ఆలోచించి)...డాక్టరు. ...భుజంగ...కాదు...కాదు...గురునా ...*M. B. B. S.*

(యేజంటు ఆ వివరం వ్రాసుకుంటూవుంటే రామారావునాలుకతో వింతశబ్దాలు చేస్తుంటాడు.)

యజ : త్రివిక్రమరావుగారూ !...క్షమిం


| | | | | |
|---|---|---|---|---|
| శ్రీ దుర్గకళామందిరం — బెజవాడ | | | సత్యనారాయణ — తెనాలి | |
| మినర్వా — రాజమండ్రి | | | ముబారక్ — బళ్ళారి | |
| మినర్వా — విశాఖపట్నం | | | క్రౌన్ — కాకినాడ | |
| కేసరి — ఏలూరు | | | వినాయక్ — నెల్లూరు | |
| స్వామీజి — భీమవరం | | | శ్రీ పరమేశ్వరీ — అనకాపల్లి | |
| న్యూబాంబే — గుంటూరు | | | | |

డిస్ట్రిబ్యూటర్లు:

ఆంధ్ర, సీడెడ్, నైజాం:
రాజ్ శ్రీ పిక్చర్సు లిమిటెడ్,
విజయవాడ, గుంతకల్, సికింద్రాబాద్.

మైసూరు స్టేటు, కూర్గు, దక్షిణ కెనరా:
యశోధర ఫిలిమ్సు కార్పొరేషన్
గాంధినగర్, బెంగుళూరు సిటీ.

ఇతర వివరములకు:
ఎం. ఆర్. ఎ. ప్రొడక్షన్సు, మీర్జాపూర్ హౌస్, మదరాసు-18.
చమ్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, 4, జనరల్ పాటర్సరోడ్డు, మదరాసు-2.

